## ధరణితో దళారీ వ్యవస్థ పోయింది



హసన్‌పర్తి: ధరణీ వచ్చినంక గంటలోనే రిజిస్ట్రేషన్ అయిపోతానయ్. మా అత్తా మామ సంపాదించిన భూములను కొన్నేళ్ల సంది పైసలకు, దళారులు పెట్టే ఇబ్బందులకు భయపడి మా పిల్లల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయలేదు. కేసీఆర్ సారు ధరణి తెచ్చినంక మా పిల్లల పేర్లమీద పట్టా చేసినం. మాకు ఎలాంటి ఇబ్బంది కాలేదు. గంటలోనే తహసీల్దార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసి వెంటనే పట్టా పాసు బుక్ ఇచ్చిండ్లు. మంచిగా పనులు జరుగుతానయ్. కేసీఆర్ ధరణీ తెచ్చినందుకే రైతులకు ఇబ్బందులు పోయినయి. ఆఫీసుల చుట్టూ, దళారుల చుట్టూ తిరుగుడు బందైంది. ముందు చూపుతోనే కేసీఆర్ ధరణీ తెచ్చి రైతుల ఇబ్బందులు తొలగించిండు.

***- బైరి సమ్మక్క, బైరాన్‌పల్లి, హసన్‌పర్తి మండలం***

## కాంగ్రెస్ ప్రజలు బుద్ధి చెబుతరు



హసన్‌పర్తి: అప్పట్లో ఎవుసం చెయ్యక భూములు పడావ్ ఉండేవి. పంటలు వేస్తే టైమ్‌కు కరెంట్, నీళ్లు లేక పంటలు ఎండిపోయేవి. మామూలు రైతులకు విత్తనాలు కూడా దొరక్కపోయేవి. అదును ఎత్తిపోయి పంటలు పండేవికావు. పెట్టుబడి కూడా రాకపోయేది. అప్పులు కట్టలేకపోయేది. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ సారు సీఎం అయినంక ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తుండు. చెరువుల్ల నీళ్లు ఉంటున్నాయి. రైతులు పంటలు బాగా పండిస్తాన్లు. ఇప్పుడిప్పుడే రైతులు ఎదుగుతాండ్లు. రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలు అన్నందుకు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పుతరు. కేసీఆర్‌సారు ఉంటేనే రైతులు మరింత ఆర్థికంగా ఎదుగుతరు.

***- పోలం అరుణ వంగపహాడ్, హసన్‌పర్తి మండలం***



## ‘అరూరి’కి ఆటో యూనియన్ మద్దతు

మడికొండ, నవంబర్ 25: మడికొండలోని తెలంగాణ ఆటోడ్రైవర్స్ యూనియన్ కార్మికులు దాదాపు 350 మంది స్వచ్ఛందంగా బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు మద్దతు ప్రకటించారు. మడికొండలో ఏర్పాటు చేసిన ఆటో యూనియన్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఈ తీర్మానం చేశారు. ధర్మసాగర్ పీఏసీఎస్ చైర్మన్ గుండ్రెడ్డి రాజేశ్‌రెడ్డి, కార్పొరేటర్లు మునిగాల సరోజన, అవాల రాధికరెడ్డి, డివిజన్ నాయకులు దువ్వ శ్రీకాంత్, బొల్లికొండ వినోద్, యూనియన్ నాయకులు గోపన బోయిన రాజు, పల్లపు రాజ్‌కుమార్, వస్కుల రమేశ్, బరిగెల కృష్ణమూర్తి, శివరాత్రి తిరుపతి, అరూరి బాబు, మహమ్మద్ సలీం, జిట్ట సదానందం పాల్గొన్నారు.



అరూరి రమేశ్‌కు మద్దతు తెలుపుతున్న యూనియన్ నాయకులు

## రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

కాశీబుగ్గ, నవంబర్ 25: సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, వారి సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాకుమార్ యాదవ్ అన్నారు. శనివారం 14వ డివిజన్‌లోని ఎనుమాములలో డివిజన్ మహిళా అధ్యక్షురాలు నాగబోయిన మాధవి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి కారుగుర్తుకు ఓటు వేసి అరూరి రమేశ్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ పేదల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి అరూరి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతి, ఇన్‌చార్జి సురేందర్‌రెడ్డి, పెనుకుల సాంబయ్య, శాఖ అధ్యక్షులు సౌరం కల్యాణ్, మెతుకూరి రాజమౌళి, బొమ్మగాని సుధాకర్, దామెర ఏలియా, నిగ్గుల ఐలయ్య, పెనుకుల కుమారస్వామి, మరియ, రాంచందర్, రాజు, అశోక్, విజయ, రాధ పాల్గొన్నారు. కాగా, నగరంలోని 3వ డివిజన్ కొత్తపేటలో అరూరిని అధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక అధ్యక్షుడు బొచ్చు రాజు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. 112, 113 బూత్‌ల కన్వీనర్లు వంద ఓట్ల ఇన్‌చార్జిలు ఇంటింటికీ తిరిగి కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఇసంపల్లి శ్రీనివాస్, బింగి మధుసూదన్, కేకే, నేరెళ్ల భిక్షపతి, చింతాకుల తిరుపతి, లంక రాజగోపాల్, సుదర్శన్, సంజీవ, సోనబోయిన కుమారస్వామి, ఇందూరి రంజిత్, రవీందర్, భద్రయ్య, బద్రి, రమేశ్, దాసు, బాబు పాల్గొన్నారు.



ఎనుమాములలో ప్రచారం చేస్తున్న ఎల్లావుల లలితాయాదవ్

## కలుషిత నీటితో చేపలు మృతి

కాశీబుగ్గ, నవంబర్ 25: నగరంలోని 14వ డివిజన్ కోటిలింగాల దేవాలయం రోడ్డులో ఉన్న వావిళ్లకుంటలో కలుషిత నీటితో చేపలు మృతిచెందాయి. ఎనుమాముల మత్స్యపారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక పోలీసులకు శనివారం ఫిర్యాదు చేయగా వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. చెరువులో కార్పొరేషన్ వారు వ్యర్థాలు (చెత్త) వేయడం వల్ల చేపలు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. చేపల మృతితో మత్స్యకారులకు పెద్ద ఎత్తున ఆర్థికంగా నష్టపోయినట్లు చెప్పారు.



పరిశీలిస్తున్న ఎస్సై శ్రీకాంత్

# అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టాలి

- విలీన గ్రామాల రూపురేఖలు మార్చా..
- బీఆర్ఎస్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- డబ్బులు పెట్టి టికెట్ కొన్న వ్యక్తి ప్రజలకు సేవ చేస్తడా?
- మీ బిడ్డగా ఆశీర్వదించండి
- వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్



వర్ధన్నపేట ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేశ్, హాజరైన ప్రజలు

వర్ధన్నపేట, నవంబర్ 25: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయమని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్ ప్రజలను కోరారు. శనివారం వర్ధన్నపేట పట్టణంతోపాటు మున్సిపాలిటీ విలీన తండాల్లో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, రాకేశ్‌రెడ్డి, ఇతర ముఖ్య నాయకులతో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం, సభలు నిర్వహించారు. ప్రజలు మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో స్వాగతించి బొట్టుపెట్టి అధిక మెజార్టీతో గెలుపొందాలని దీవెనలు అందించారు. కళాకారుల ఆటపాటలు, డప్పు చప్పుళ్లతో తండాలు, వర్ధన్నపేట పట్టణంలో సందడి నెలకొన్నది. అరూరి మాట్లాడుతూ రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందని, దేశాన్ని నాశనం చేసిన కాంగ్రెస్ పార్టీ చేతిలోకి పోతే మరోసారి తెలంగాణ ఇబ్బందుల్లో పడుతుందని తెలిపారు. ప్రజలు ఆలోచించి ఈనెల 30 జరిగే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ సహకారంతో పదేండ్లలో నియోజకవర్గంలో ఇప్పటికే సుమారు రూ.2,700కోట్లతో అభివృద్ధి చేసినట్లు చెప్పారు. పదేళ్ల క్రితం నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. కాగా, బీఆర్ఎస్ పాలనలో వర్ధన్నపేట పట్టణ రూపురేఖలు మారాయన్నారు. గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో గ్రామ పంచాయతీగా ఉన్న వర్ధన్నపేటను మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసినట్లు పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధికి రూ.164కోట్ల నిధులను తీసుకువచ్చి ఏవిధంగా అభివృద్ధి చేశామో ప్రజలు చూస్తున్నారని అన్నారు. అంబేద్కర్ సెంటర్, జాతీయ రహదారి వైడెనింగ్ చేయడంతో పట్టణానికి కొత్తరూపు వచ్చిందన్నారు. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అందుబాటులోకి రానుండడంతోపాటు అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. మరోసారి తనకు అవకాశం కల్పిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడంతోపాటుగా ప్రజలకు మరిన్ని మెరుగైన వసతులు కల్పిస్తానని కోరారు. రైతు సమితి జిల్లా కన్వీనర్ లలితాయాదవ్, ఏనుగుల రాకేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అరుణ, వైస్‌చైర్మన్ ఎలేందర్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్‌లు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హసన్‌పర్తి: ప్రచారంలో మాట్లాడుతున్న అరూరి

### విలీన గ్రామాలను అభివృద్ధి చేశా

హసన్‌పర్తి: అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టాలని బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 65, 66 డివిజన్లలోని హసన్‌పర్తి, ఎల్లాపూర్, చింతగట్టు, మునిపల్లి, దేవన్నపేట, నిరూప్‌నగర్ తండా, మధు తండా, ఆహాల్యతండా, సుబ్బయ్యపల్లిలో శనివారం ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలు పార్టీ శ్రేణులు కోలాటాలు, డప్పు చప్పుళ్లు, బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తెలంగాణకు కరెంట్ మూడు గంటలే వస్తుందన్నారు. మూడోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే రైతులకు ఉచితంగా 24గంటలు కరెంటు, ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. తనను మూడోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రేటర్ 65, 66 డివిజన్‌లకు అధిక మొత్తంలో నిధులు వెచ్చించి విలీన గ్రామాలను సిటీలా అభివృద్ధి చేశానని పేర్కొన్నారు. ప్రజలను చిత్రహింసలు పెట్టి ఇప్పుడు కాంగ్రెస్ టికెట్ కొనుక్కొని ప్రజలకు సేవ చేస్తానని వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని ప్రజలను కోరారు. రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ లలితాయాదవ్, రాష్ట్ర నాయకుడు ఏ.రాకేశ్‌రెడ్డి, కార్పొరేటర్ గుగులోత్ దివ్యరాణీ రాజునాయక్, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సునీత, ఆత్మ చైర్మన్ చంద్రమోహన్, డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, పార్టీ మండల అధ్యక్షుడు బండి రజినీకుమార్, పాక్స్ వైస్ చైర్మన్ పాడి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సుభాశ్‌గౌడ్, ఆత్మ డైరెక్టర్ భూపాల్‌గౌడ్, మ్యాదెర దేవేంద్ర, డివిజన్ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకర్, గ్రామ అధ్యక్షులు పోలెపెల్లి రాజు మైకెల్, దోమల శ్రీనివాస్, నద్దునూరి కరుణాకర్, నునావత్ జైపాల్, మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, పిట్టల కుమారస్వామి, పోలెపెల్లి మల్లేశం, రఘోత్తంరెడ్డి, నద్దునూరి నాగరాజు, జేకే జయాకర్, యుగేందర్, శ్రావణ్, దామెర సాగర్, రాముచారి, విక్రమ్ సమ్ములు, ఎల్లమ్మ, శ్రీధర్ పాల్గొన్నారు.

## అత్యధిక మెజారిటీతో ‘అరూరి’ గెలుపు ఖాయం

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఉదయ్‌కిరణ్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కర్మిళ్ల బాబురావు**



విలేకరుల సమావేశంలో ఉదయ్‌కిరణ్, కర్మిళ్ల బాబురావు

పర్వతగిరి, నవంబర్ 25: నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తున్న పార్టీ అభ్యర్థి అరూరి రమేశ్ అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయమని పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి, రిటైర్డ్ ఏసీపీ ఉదయ్‌కిరణ్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి కర్మిళ్ల బాబురావు అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానికేతరుడైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు ఎన్నికల ముందు వచ్చి ప్రజలకు ఏం చేశాడని గెలిపించాలని ప్రశ్నించారు. పోలీసు అధికారిగా పనిచేసిన ఆయన వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలకు ఏం సేవ చేశారో చెప్పాలని కోరారు. ప్రజలను అన్ని విధాలుగా ఆదుకున్న అరూరిని అన్ని వర్గాల ప్రజలు కడుపులో పెట్టుకుని గెలిపించుకుంటారని అన్నారు. ఇంటింటికీ ప్రభుత్వ పథకాలను అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్రామాల్లో మహిళలు, రైతులు, వృద్ధులు, యువకులు అరూరికి పూర్తి మద్దతుగా ఉన్నారని తెలిపారు. అరూరి రమేశ్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, నాయకులు పంతులు, రైతు విభాగం మండల అధ్యక్షుడు బాల్లె వెంకటరాజుగౌడ్, సర్పంచ్ వెంకన్న నాయక్, రవి నాయక్ పాల్గొన్నారు.